నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 13 డిసెంబరు 2024 పేజీలు 8



అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

# మనస్సున్న మా నాయకుడు 'ఉగ్ర'

అక్కాచెల్లెమ్మల జీవనోపాధికి చేయూత

సొంత ఖర్చుతో పేద మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణ

రెండో విడతలో 240 మందికి ఉచితంగా మిషన్లు పంపిణీ

దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు ముమ్మరం

కనిగిరి స్వస్థిర అభివృద్ధికి వడివడిగా అడుగులు

పారిశ్రామిక హబ్‌గా నియోజకవర్గాన్ని మార్చేలా ప్రణాళికలు

కుట్టుమిషన్లు పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరిలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం: నూకసాని బాలాజీ

కనిగిరి, మేజర్‌న్యూస్: మనస్సున్న మన 'ఉగ్ర' మరోసారి దాతృత్వం చాటారు. అక్కా, చెల్లెమ్మల జీవనోపాధికి బాటలు వేశారు. సొంత నిధులతో నిరు పేద మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణ ఇప్పించడమే కాకుండా, అనంతరం ఉచితంగా వారికి మిషన్లను పంపిణీ చేశారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధే అజెండాగా, ప్రజల క్షేమమే ధ్యేయంగా పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్న ఉగ్ర తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారు. గురువారం 2వ విడత కుట్టు మిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డితో పాటు ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ





సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ భైరవకోనను టూరిజం హబ్‌గా ఏర్పాటుకు బాలాజీ కృషి చేయాలి, కనిగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో

మిగతా 3లో





## రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యే ఇంటూరి

గేటు మరమ్మతుల నిమిత్తం ప్రత్యేక నిపుణుల బృందం రాక

లింగసముద్రం, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు వద్దకు వరుసగా మూడవరోజు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్‌తో కలిసి గేటు మరమతు పనులను పరిశీలించారు. కుడికాలువ గేటు మరమ్మతు కోసం జరుగుతున్న పనులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేకు నిపుణుల బృందం జరుగుతున్న పనితీరును వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో గేటు మరమ్మతు పనులు పూర్తి చేయాలని నిపుణుల బృందానికి ఎమ్మెల్యే సూచించారు.



## రేపు మాగుంట ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలుకు రానున్నారు. మాగుంట పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 9.30కి ఒంగోలులో పాత బైపాస్ రోడ్డులో రిలయన్స్ మార్ట్ పక్కన శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి విందు భోజనం హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 11కి స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. సాయంత్రం 5 ఒంగో లులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

చిన్నగంజాం 'తీరం' ఓడల తయారీకి అనుకూలం

గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ ఏర్పాటుకు అనువైన తీరం

అందుబాటులో ఆక్వా, ఉప్పు, గ్రానైట్, భారీ పరిశ్రమలు

పరిశ్రమల నిర్మాణానికి అద్భుత అవకాశాలు

కేంద్రమంత్రి సోనోవాల్‌ను కోరిన మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య

ఒంగోలు, టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో పర్చూరు నియోజకవర్గంలోని చిన్నగంజాం మండలం సమీపంలోని మోటుపల్లి - పెద్దగంజాం సువిశాల సముద్ర తీర ప్రాంతంలో ఓడల తయారీ పరిశ్రమ, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కేంద్ర నౌకాయాన మంత్రి శరబానంద సోనోవాల్‌ను కోరారు. ఈ మేరకు



దామచర్ల సత్య గురువారం ఢిల్లీలో కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి శరభానంద సోనోవాల్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు, సాగరమాల ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ప్రాధాన్యత పనులను త్వరితగతిన మొదలు పెట్టేలా చూడాలని కోరారు. చిన్నగంజాం పరిధిలోని మోటుపల్లి, పెద్దగంజాం సముద్ర తీర ప్రాంతం ఓడల తయారీ పరిశ్రమకు, గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణ యూనిట్ అనువైన ప్రాంతంగా ఉందని, భౌగోళికంగా అనువైన ప్రాంతమని, ఇక్కడ సహజ వనరులు, చదువుకున్న యువత, మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా సెంట్రల్ ఇన్లాండ్ వాటర్వేస్ ద్వారా గుర్తించబడిన అంతర్గత జలమార్గాల అభివృద్ధి, మారిటైమ్, షిప్బిల్డింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సిఈఎంఎస్ బలోపేతం

మిగతా 3లో



8 లో...

## ఒంగోలులో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

## కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్: ప్రఖర్ జైన్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతులవద్దనుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంమండలంపూడివాడ గ్రామంలో ఉన్న రైతుసేవ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యంకొనుగోలు విషయంపై రైతులను అడిగితెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటిఇబ్బందులురాకుండా కొనుగోలు ప్రక్రియకొనసాగించాలన్నారు. అనంతరం పూడివాడలో రైస్ మిల్లునుఆయన పరిశీలించారు. ఆయనవెంట ఆర్టీవో రామలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి వై. రామకృష్ణ, పౌరసరఫరాఅధికారులు, మండలవ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు, మరియుసిబ్బందిపాల్గొన్నారు.

## రైతు కోసం ప్రభుత్వంపై పోరుబాట: కోన



బాపట్ల, మేజర్‌న్యూస్: రైతన్నకు తక్షణమే ఏడాది 20,000 పెట్టుబడి సాయం ఇవ్వాలని,కనీస మద్దతు ధర ఇవ్వాలని,ఉచిత పంటల బీమా మళ్ళీ కొనసాగించాలని, సూపర్ సిక్స్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాపట్ల నియోజకవర్గ రైతు సోదరులకు అండగా నిలబడి బాపట్ల రథం బజార్ లోని వైయస్ఆర్సీపీ కార్యాలయం నుండి కలెక్టరేట్ కు ర్యాలీగా బయలుదేరి అన్నదాత గోడు వినిపించి కలెక్టర్ కు నేడు ఉదయం అర్జీ అందిద్దామని కార్యక్రమానికి నియోజకవర్గ రైతులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాపట్ల వైయస్సార్సీపి సమన్వయకర్త మాజీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి.

## గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం ప్రమాదాలకు నిలయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం గత ప్రభుత్వంలో రోడ్డు విస్తరణలో భాగంగా త్రాగునీరు సరఫరా పైపులను నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఏర్పాటు చేసిన క్రమంలో తరచూ మేకులు సంభవిస్తున్నయి. వాటి మరమ్మత్తుల నిమిత్తం గుంతలు తవ్వి బాగు చేస్తున్నారు ఈ క్రమంలో అటుగా వెళుతున్న ప్రయాణికుల వాహనాలు జారిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గురువారం ఉదయం చిలు రోడ్డు దగ్గర వాటర్ పైప్ లైన్ రిపేరు నిమిత్తం తీసిన గుంట వద్ద స్కూటీలో వెళ్తున్న భార్యాభర్తల బండి అదుపుతప్పి రోడ్డు మీద పడి తీరమైన గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఈ రోడ్డు రిపేరు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## సుశీలమ్మకు రాంగోపాలరెడ్డి సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎంవిరాజుపాలెంకు చెందిన మాజీ సైనికులు అట్ల రాంగోపాల్ రెడ్డిస్వామి తమ విడుముళ్ల సందర్భంగా బంగారురెడ్డిపాలెం 1975 సంవత్సరంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో తనకు విద్యనందించిన గురువు గంగాబత్తుని సుశీలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల ధరించిన స్వాములు ,గ్రామస్తులు పాల్గొన్నారు

## జాతీయ సేవా పథకం ప్రత్యేక వైద్యశిబిరం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిర కార్యక్రమాల్లో భాగంగా గురువారం నాడు దేవనూతల గ్రామంలో ఆరవ రోజు సచివాలయ సమీపంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య నిపుణులు డాక్టర్ షేక్. అజ్మతుల్ల గ్రామ ప్రజలకు పలు విధాల వైద్య పరీక్షలు చేసి, 113 మందికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. మధ్యవయసు వారికి, వృద్దులకు బి.పి పరిశీలించి, వారికి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. చిన్న పిల్లలకి ఈ వాతావరణంలో ఎలా వుండాలో తగు జాగ్రత్తలు చెప్పి దగ్గు మందు,జలుబు మందులు ఇచ్చారు, వృద్దులకు బలం మందులు అందచేశారు. మధ్యాహ్నం పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సమతుల్య ఆహారం పై అవగాహన కల్పించారు. బరువు, ఎత్తులను బాడీ మాస్ ఇండెక్స్ ఉపయోగించి లెక్కించబడింది. వయసుకు తగ్గట్టు పోషకాహారం తింటే పౌష్టికత వస్తుందని తెలియచేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు,డాక్టర్. ఈ. గౌతమి, పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఎమ్. ఎల్.లావణ్య, ఫార్మసిస్ట్ ఎన్. రమాదేవి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఆరోగ్యరక్ష సర్వేతో సురక్ష: డాక్టర్ ఎస్.విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల క్యాన్సర్ స్క్రీనింగ్ 3.0 లో భాగంగా మీ ఇంటికి వస్తా మీ ఒంట్లో వ్యాధిని గుర్తిస్తాం అనే కాన్సెప్ట్ తో వైద్య ఆరోగ్య సిబ్బంది చేయు ఇంటింటి సర్వేలో భాగంగా నోటి క్యాన్సర్, రొమ్ము, క్యాన్సర్, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ లను గుర్తించి అవసరమైన వారిని రిఫరల్ చేయడం జరుగుతుంది దీనితోపాటు బీపీ ,షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం జరుగుతుంది కాబట్టి మీ ఇంటి దగ్గరకు వచ్చిన హెల్త్ స్టాఫ్ కు సహకరించాలని కోరారు. అలాగే రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా 19 ఏళ్ల వయసు వరకు ఉన్న విద్యార్థులకు అంగన్వాడి సెంటర్ నందు స్కూల్స్ నందు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లాలో 10,4,253 మంది విద్యార్థులకు చేయనున్నామని ఇప్పటివరకు 22542 మందికి నిర్వహించామని జిల్లాలో డిస్టిక్ ఎర్లీ ఇన్ఫర్మేషన్ సెంటర్స్ లేనందున 108 మంది విద్యార్థులను వారి దగ్గర్లో ఉన్న హెల్త్ సెంటర్లకు సిఫార్సు చేశామని తెలిపారు. మండల స్థాయి పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ల చే ప్రతి గురువారం నిర్వహిస్తున్నామని అంగన్వాడీ సెంటర్లలో ప్రతి శనివారం నిర్వహిస్తున్నామని మొత్తం 43 రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ప్రథమ చికిత్స అందిస్తున్నామని అన్నారు.

## ఆంధ్రభాషోద్ధారకులు సిపి బ్రౌన్ 140వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తొలి తెలుగు నిఘంటువును వ్యాకరణాన్ని ప్రచురించి తెలుగు భాషకు ఒక గుర్తింపు తెచ్చిన ఆంధ్ర భాషోద్ధారకులు సిపి బ్రౌన్ అని మర్రి మాల్యాద్రి రావు కొనియాడారు .సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన సిపి బ్రౌన్ 140వ వర్ధంతి సభకు సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు అధ్యక్షత వహించారు. మాల్యాద్రి రావు మాట్లాడుతూ సిపి బ్రౌన్ శిథిలావస్థలో ఉన్న తాళపత్ర గ్రంథాలను వెలికి తీసి వాటిని ప్రచురించి అతి విలువైన తెలుగు సాహిత్యానికి పునః ప్రాణ ప్రతిష్ట చేశారన్నారు.నలచరిత్ర, ఆంధ్ర మహాభారతము, శ్రీమద్ భాగవతము, వసు చరిత్ర, మను చరిత్ర వంటి గ్రంథాలను సి పి బ్రౌన్ ప్రచురించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ విస్మరింపబడిన ప్రజాకవి వేమన పద్యాలను వెలికి తీసి వాటిని ఇంగ్లీషులో కూడా అనువదించి తెలుగు సాహిత్య ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారన్నారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, తదితరులు సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## మాలల మహాగర్జనను జయప్రదం చేయండి



రేపల్లే, మేజర్‌న్యూస్: రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ ల వర్గీకరణపై ఆగష్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 341 ను పరిరక్షించాలని కోరుతూ ఈనెల 15న ఆదివారం సాయంత్రం 3 గంటలకు గుంటూరు పట్టణంలోని నల్లపాడు వద్ద అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ సారథ్యంలో నిర్వహించనున్న మాలల మహా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని న్యాయవాది జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని జైభీమ్ రావ్ భారత్ పార్టీ కార్యాలయంలో మహా గర్జన గోడ పత్రికలను కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ మాలల ఐక్యత ఆత్మగౌరవం నినాదంతో లక్షలాదిమంది మాలలతో జాతి సమైక్యత కోసం ఏర్పాటు చేస్తున్నటువంటి బహిరంగ సభకు ఇంటికి ఒక మాల ఊరికి ఒక వాహనంతో మాల ఉద్యోగులు విద్యార్థి యువత రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలకు అతీతంగా తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు మాల సంఘాల ప్రతినిధులు చెరుకూరి లక్ష్మణరావు వాగోలు రమేష్ బాబు నీలా వాసు బాబు రాంబాబు నెరుసు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: గత 2023 డిసెంబర్ 12నా అంగన్వాడి సమ్మె సందర్భంగా ఇచ్చినా ప్రభుత్వ హామీలను అమలుచేయాలని అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సి డిమాండ్ చేశారు. గురువారం ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)గా రేపల్లె ప్రాజెక్టు కమిటీగా సిడిపిఓ ఎం.సుచిత్రకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ ఝాన్సీ మట్లాడుతూ 2023 డిసెంబర్ 12 నుండి 2024 జనవరి 22 వరకు 42 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె జరిగినా నేపద్యంలో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు మినిట్స్ కాపీ ఇచ్చారని నేటికి సంవత్సరము అవుతున్న నేపధ్యంలో మినిట్స్ కాపీలో ఉన్న సమ్మె ఒప్పందాలు అమలు చెయ్యాలని కోరారు.ప్రధానంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటిని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మట్లాడుతూ హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలుచెయ్యాలని కోరారు. ఎఈ కార్యక్ర ్మంలో రేపల్లె ప్రాజెక్ట్ నాయకులు కె. రత్నకుమారి,టి.నిర్మల జ్యోతి, శివనాగులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులు రైతులకు ఎంతో మేలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సుల వల్ల గ్రామాలలో ఉన్న భూ వివాదాల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. గురువారం నల్లూరు సౌత్ గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించి అర్జీదారునికి ఆర్ ఓ ఆర్ వన్ బి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని తక్కువ సమయంలో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శివశంకర్ ఇంచార్జ్ ఆర్ ఐ రాంబాబు గ్రామ సర్పంచ్ కోన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పృథ్వీ కుటుంబానికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం తూర్పు యాదవపాలెంకి చెందిన బుర్ల పృథ్వీ మరణించారు.పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణమూర్తి సహాయ సహకారంతో మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం 5 వేలు అందజేశారు.ఈ కార్య క్రమంలో కాగిత విజయ రాజు, మద్దిబో యిన బుల్లియ్య, ఆవుల కొనయ్య, కాగిత అనీల్ బాబు,గవిని శ్రీను,షేక్ బాబావాలి, దాసరి రత్నరాజ,షేక్ జాని భాషా, సుభాని, కనగాల సుభాని పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి మౌలిక వసతులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి పేదరికం, అనారోగ్యం లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే సుస్థిరాభివృద్ధి అని ఎంపీపీ యారం వనజ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల సుస్థిరాభివృద్ధి పై సర్పంచ్ లు,కార్యదర్శులు,ఐసీడీస్ ,సచివాలయం సిబ్బందికి రెండు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమైనాయి. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి,ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ వనజ ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాస రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఐనంపూడి శ్రీనివాస రావు, పశువైద్యాధికారి రేచల్ దివ్య ,ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి ,సర్పంచ్ లు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఐసీడీస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మనస్సున్న మా నాయకుడు 'ఉగ్ర'



**మొదటి పేజీ తరువాయి** తీసుకోవాల న్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్దే సంకల్పంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో కనిగిరి ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి, ప్రభుత్వాస్పత్రికి వైద్యం కోసం వెళ్లే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకువెళ్లాలన్నారు. పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

కనిగిరిలో పర్యటక ప్రాంతాల అభివృద్ధి: నూకసాని బాలాజీ ఏపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ 240 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి వారు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమలతో పాటు సొంత కార్యక్రమాలు వినూత్నంగా చేపట్టి మంచి గుర్తింపు పొందారు. ఉగ్రనరసింహారెడ్డి కృషితో పాటు ప్రకృతి కరుణించడంతో కనిగిరిలో ఎన్నడూ లేనివిధంగా చెరువులు నిండాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కలసి ఎంతో కలసికట్టుగా ముందుకు వెళ్తున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో 70 వేలకు పైగా సభ్యత్వాలు హర్షణీయమన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ వరకుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలు చాలా మేరకు పరిష్కంపబడతాయని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సంతనూతలపాడు మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.వర కుమార్ వెల్లడించారు. సంతనూతల పాడు మండలం చంద్రపాలెం, బొడ్డువారిపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులలో స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ సదస్సులను మండల తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి పర్యవేక్షించారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పర్చుకోవాలని స్పెషల్ ఆఫీసర్ వర కుమార్ కోరారు. రైతులకు సంబంధించి కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరిస్తున్నారు. దీనిపై రైతులతో ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్ వర కుమార్, తాహసిల్దార్ ఆదిలక్ష్మిలు భూ సమస్యలపై సమీక్షించారు. చంద్రపాలెం గ్రామంలో రైతుల నుండి 26 అర్జీలు దాఖల య్యాయి. బొడ్డువారిపాలెం గ్రామంలో 9 అర్జీలు వచ్చాయి. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే కొలతలకు అధికంగా అర్జీలు దాఖలు అయ్యాయి. ఈ కార్యక్రమంలో చంద్రపాలెం, బొడ్డు వారిపాలెం సర్పంచులు బొడ్డు.




రామారావు, టి.వెంకటరెడ్డిలు, డిప్యూటీ తాహ సిల్దార్ ఎస్.కె.మాబు సుభాని, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి.రామ్ తేజ్, వీఆర్వో ఎం.శ్రీనివాసులు, సర్వేయర్లు ప్రవీణ్, ఇమామ్ ఖాసిం, మౌనిక, స్వాతిలు, టిడిపి నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు, బెజవాడ హరిబాబు, పాతూరి రాంబాబు, రావులపల్లి సుబ్బారావు, మండల ఎండోమెంట్ ఇంచార్జ్ మద్దినేని శ్రీనివాసరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పని చేసి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాదిద్దాం



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ప్రజలతో కలుపుకొని అందరము కలిసి సమిష్టిగా పనిచేసే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా పయనిద్దామని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభ కార్యక్రమంలో ఎంపీపీ అమూల్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయిలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా పని చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ సిబ్బందికి ప్రజాప్రతినిధులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తద్వారా గ్రామాల్లో ఏర్పరచుకోవాల్సిన లక్ష్యాలను వాటిని చేరుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను అవగాహన పరిచి సమిష్టిగా సమైక్యంగా ముందుకెళ్లగలిగినప్పుడే గ్రామీణ స్థాయి నుండి సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షకులు ఈఓఆర్‌డి బ్రహ్మయ్య, హెచ్‌ఈఓ ఆవులయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, పంచాయతీరాజ్ ఏఐ వీరయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఉమాదేవి, జయరాం రెడ్డి, ఎంఆర్సి ఆర్నాల్డ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: భూమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బి.దిలీప్ కుమార్ అన్నారు. మండలంలోని ముప్పళ్లపాడు గ్రామ పంచాయతీలోని విరగా రెడ్డి పల్లి గ్రామంలో తహశీల్దారు బి.దిలీప్ కుమార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో 3 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సదస్సుకు వచ్చిన అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొటికల అంకాలమ్మ మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య గ్రామ రెవిన్యూ అధికారి బెంజిమెన్ గ్రామ సర్వే అధికారి అజిష్, దేవాదాయ శాఖ ఈఓ రాయల్ల శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ సుబ్బయ్య మృతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంతాపం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భరతమాత ముద్దుబిడ్డ దేశ రక్షణ కోసం గత 23 సంవత్సరాలుగా సైన్యంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ జమ్మూ కాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ తీవ్రవాదులు అమర్చిన ల్యాండ్ మైన్ నుండి తన తోటి సైనికులు 30 మంది ప్రాణాలు కాపాడి అమరుడైన ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన వరికుంట సుబ్బయ్య మృతికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపియుపి పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ బయనపల్లె గ్రామములోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నరవ బయనపల్లె గ్రామమునకు అదే గ్రామమునకు చెందిన ముత్తుముళ్ళ రామకృష్ణారెడ్డి అనే ఉపాధ్యాయుడు కంప్యూటర్ బహుకరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ క్షుణ్ణంగా నేర్పించాలని ప్రధానోపాధ్యాయుడిని కోరారు. కంప్యూటర్ బహూకరించిన వారు కడప జిల్లాలోని రామేశ్వరం అనే గ్రామంలో ఉపాధ్యాయుడుగా పనిచేయు చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి శేషయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్న లేవుట్‌ను పరిశీలించిన తహసిల్దార్



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మాచ వరం గ్రామం కొంగళవాగు మాలపల్లిలోని జగన్న లేవుట్‌ను తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ గురువారం పరిశీలించారు. కాలనీలోని లే-అవుట్లో ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టలేదు. గతంలో ఇచ్చిన లే-అవుట్లో ఇంటి స్థలం విస్తీర్ణం తక్కువగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. అదే విధంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా ఇక్కడే స్థలాలు ఇచ్చారన్నారు. ఈ లేవుట్లో తమ కాలనీ వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇతరులకు మరోచోట ఇప్పటికే అభివృద్ధి చేసిన లే-అవుట్లో స్థలాలు ఇవ్వాలని టీడీపీ నాయకుడు పీకా బైరాగి తహసీల్దార్‌ను కోరారు. కాలనీ వాసుల అభ్యంతరాలను విన్న తహసీల్దార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా కాలనీలోని ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగన్నపాలెం గ్రామం లో పొగాకు, శనగ పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి డి.డి.ఏ.డి.ఆర్సి ఒంగోలు ఎస్.రామ్మోహన్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన శనగ, మినుము, కంది పంటలను సాగు చేసుకోవాలని వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభము పొందవచ్చునని రైతులకు తెలియజేశారు. పొగాకు విస్తీర్ణం తగ్గించాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ బాబు, డిఆర్సి ఒంగోలు శైలజ వీ.ఐ.ఏ చాందిని మాట్లాడుతూ శనగ పంటకు వచ్చు ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా వీరిడి 8 గ్రాములుచొప్పున విత్తన శుద్ధి చేయాలన్నారు. శనగ పంటకుతుప్పు తెగులు వచ్చినప్పుడు కాంటాక్ట్ ఆఫ్ 400ఎకరానికి పిచికారి చేయాలన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది, చాందిని, పొగాకు సాగు చేయు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డిని కలసిన రొండా అంజిరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో వైసిపి ప్రకాశం ప్రధాన జిల్లా కార్యదర్శి రొండా అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది సమయం ఇరువురు మాట్లాడుకున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ నుండి వైసిపిలో కొనసాగిన రాజకీయ ప్రస్తానాన్ని జగన్‌కు వివరించారు. ఒంగోలు లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన విధానాన్ని క్షుణ్ణంగా తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి భష్యత్తులో తగిన గుర్తింపు ఖచ్చితంగా అధిష్టానం తీసుకుంటుందని రొండాఅంజిరెడ్డికి సిఎం జగన్ భరోసాను ఇచ్చారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకరించండి



**మొదటి పేజీ తరువాయి** తదితర అంశాలపై మంత్రితో చర్చించారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక పోర్ట్ కం షిప్ యార్డు మంజూరు చేయాలని కోరారు. పోర్టు అభివృద్ధి జరిగితే ఇక్కడ ప్రసిద్ధిగాంచిన గ్రానైట్ ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గేట్వే పోర్ట్, మూలపేట పోర్టులు, రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేయాలని కోరారు.

GIDDALUR NAGARA PANCHAYAT-GIDDALUR

E-Procurement tender notice Roc. No. 357/2024/E1, Date : 12.12.2024
Nits No : 13 (1 Work)
(General Funds Rs. - 2.00 Lakhs)

Further details can be seen at "e" procurement Market Place in www.eprocurement.in officer inviting bids Commissioner, Giddalur Nagar Panchayat, Giddalur, Andhra Pradesh.

Ph : 8978382340

Commissioner
Giddalur Nagara Panchayat

## ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం శిఖరం వారి వీధి సూర్యలంక రోడ్డు నందు యజ్ఞ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆర్థో %డ% జనరల్ ఆపరేషన్ థియేటర్ ను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. బాపట్ల అర్బన్ డెవలపమెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కళ్ళెం హరినాథ్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం జిబిసి రోడ్డులో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన కనకమహాలక్ష్మి రెడీమేడ్ బట్టల షాపును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలపమెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బూర్లె రామ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మతల్లి పునర్ ప్రతిష్ట పూజలు



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామ దేవత నాంచారమ్మ తల్లి గుడి పునర్ ప్రతిష్ట సందర్భంగా గ్రామ మహిళలు నాంచారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు హారతులు ఇచ్చారు.9 సార్లు మణిదీప పారాయణం చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అండాలమ్మ ,చందు రేణుక,మైల మంగమ్మ ,ఇమడబత్తుని చిట్టిమ్మ ,అల్లపర్తి లక్ష్మీ,గురపసాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రజత పతకం సాధించిన చంద్రశేఖర్



ఉలవపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామానికి చెందిన ఈర్ల చంద్రశేఖర్ జాతీయ స్థాయిలో రజక పతకం సాధించాడు. కావలి ఆర్టీసీ డిపోలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ఈనెల 7వ తేదీ నుండి 9 వరకు విశాఖపట్నంలో ఏ.ఎస్.ఆర్.టి.యూ ఆధ్వర్యం లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్లో షార్ట్ పుట్లో ద్వితీయస్థానం సాధించి రజత పతకంను కైవసం చేసుకున్నాడు. గత నెలలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఏ.పీ.ఎస్.ఆర్టీసీ అథ్లెటిక్స్ మీట్లో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకంతో జాతీయ స్థాయికి ఎంపకయ్యాడు.జాతీయ స్థాయిలో పతకం సాధించడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు, డిపో అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# కార్యకర్తలకు నాయకులు అండగా నిలవాలి



కనిగిరి, మేజర్న్యూస్: స్థానిక పవిత్ర కళ్యాణ మండపంలో కనిగిరి నియోజకవర్గం స్థాయి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపి కంచుకోట కనిగి రిలో ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. తిరిగి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలంటే ఎమ్మెల్యే కూడా గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు అండగా ఉండేది వైకాపా అన్నారు. అందరిని కలుపుకొని వెళ్లి పార్టీ బలోపేతానికి పాటుప డాలని ఇంచార్జి దద్దాల నారాయణకు సూచించారు. కార్యకర్తలకు అండగా ఉండి సామాజికంగా ,ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వైసీపి పాలనలో 32 పధకాలు అమలు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి ,మడతల కస్తూరి రెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, చప్పిడి సుబ్బయ్య, లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, జి. లక్ష్మి, గాయం సావిత్రి, ఎమ్.వెంకటేశ్వర్లు, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, బొర్రా రెడ్డి, బి.వెంకటయ్య, శ్రీనివాసులు రెడ్డి, జి.కోటిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, డాక్టర్ పెరుగు మురళి, మాజీ ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, రాచపూడి మాణిక్యాలరావు, కౌన్సిలర్ దేవ రాజు, టి.సుజాత, పి.దీప, సత్యవతి, చింతం శ్రీనివా సులు, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ను కలిసిన కోగంటి లవకుమార్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం వేమూరుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోగంటి లవకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసి బొకే అందజేశారు ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పై తీసుకుంటున్న టువంటి చర్యల గురించి వివరించారు.వైసిపి నియోజ కవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు నేతృత్వంలో పార్టీ పటిష్టంగా ఉందని వివరించినట్లు తెలిపారు.పార్టీ శ్రేణుల సమిష్టి కృషితో రాబోయే ఎన్నికలకు నియోజ కవర్గంలో పార్టీ విజయం కోసం సమిష్టిగా పని చేస్తున్నామని వివరించడం జరిగిందన్నారు. పార్టీ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మేరుగ నాగర్జున,బద్వేలు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మల్లికార్జునరెడ్డి లతో కలిసి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గారిని కలవడం జరిగిందని లవ కుమార్ వివరించారు.ఆయనతో పాటు వేమూరు నాని ఉన్నారు.

# హనుమాన్ నామస్మరణతో మార్మోగిన దేవాలయం



దర్శి, మేజర్న్యూస్: ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణం హనుమాన్ నామస్మరణతో మారుమోగింది. హనుమాన్ మాలాధారణ భక్తులు గురువారం ఇడిముడితో దర్శి నుండి శింగరకొండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వరకు పాదయాత్రగా బయలు దేరి వెళ్లారు. తొలుత హనుమాన్ మాలధారణ భక్తులు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టించుకొని బయలు దేరి వెళ్లారు. 150మంది స్వాములు హనుమాన్ చాలీస్ పఠనం చేస్తూ బయలు దేరి వెళ్లారు. అనంతరం ఇడి ముడి కట్టుకున్న భక్తులు కొంతమంది గుంతకల్లు సమీపంలోని కసాపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంకు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎన్.బ్రహ్మారెడ్డి, దామెర్ల రమణయ్య, దర్శి ప్రసన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ తరగతులు ప్రారంభం




భట్టిప్రోలు, మేజర్న్యూస్: సుస్థిరాభివృద్ధి స్థానికీకరణ పై స్థానిక ఎంపీడీ ఓ కార్యాలయం వద్ద సమావేశ హాలులో గురువారం రెండురోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు.ముందుగా మహాత్మా గాంధీజీ చిత్ర పఠానికి ,డా బీ ఆర్ అంబెడ్కర్ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈశిక్షణా తరగతులకు ఎంపీడీ ఓ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.రాష్ట్రం లో పలు పంచాయతీ లకు కోతిరూపాలయల చొప్పున అవార్డు అందుకున్నాయని,మన మండలం లో కూడా ఛాలెంజ్ గా తీసుకుని పనిచేస్తే దానికి ఎంపిక కావడం పెద్ద కష్టం కాదన్నారు.జడ్పీటీసీ ఉదయభాస్కరి మాట్లాడుతూ పారిశుద్ధ్య,త్రాగునీరు సమస్య ల పై శ్రద్ధ పెట్టాలని, వాటిలో ఉన్న లోపాలు,పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో ని పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,పంచాయతీ సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎమ్ సీనియర్ నాయకునికి 15 ఏళ్లుగా పరిస్కారం కాని భూసమస్య



భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండలం లోని పెసర్లంక గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ముమ్మనేని నాగేశ్వరరావు తన స్వాధీనం లో ఉన్న మెట్ట భూమి రెవిన్యూ రికార్డులలో నమోదు కోసం గత 15 సంవత్సరాలుగా ఎదురు చూశారు. వయస్సు పై బడిందే కాని సమస్య అలానేవుంది.రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యం తో చేబట్టిన రెవిన్యూ సదస్సులో గురువారం నాగేశ్వరరావు పాల్గొని అధికారుల దృష్టి కి తీసుకు వచ్చారు.వినటానికే ఆశ్చర్యంగా ఉంది ఆయన భూ సమస్య.. ఆయన కు చెందిన 4 ఎకరాల 43 సెంట్లు మెట్ట భూమి ఏడాదికి, ఏడాదికి తగ్గి పోయి ఆన్లైన్లో చూపిస్తుంది. అడిగితే స్పందన లేదని చెప్పారు. విషయాన్ని ఆ గ్రామ వి ఆర్ ఓ ని తహసీల్దార్ వివరణ కోరగా ఆధార్ లో ఫీడ్ అవ్వాల్సి ఉందని,అది జరిగితే ఆ సమస్య పరిష్కారం అవుతుంది అని చెప్పారు.వెంటనే దాన్ని పూర్తి చేసి బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

## నామన ఇరుముడి బంధం పూజలో ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్న్యూస్: బాపట్ల మండలం కొండుబొట్లవారిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ శబరిమల యాత్రకై ఇరుముడి బంధం పూజ కార్యక్రమంలో పాల్గొని ఇరుముడి కాయలో నెయ్యి పోసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు,బాపట్ల అర్బన్ డెవలపమెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు ,ఉమ్మారెడ్డి వెంకటేష్, పల్లం జీవన్, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన దాసరి మల్లికార్జున రావు, వేమూరు గ్రామానికి చెందిన ఎల్లమాటి రాజ్యలక్ష్మిలు అనారోగ్య కారణాలతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోగా సీఎంఆర్ఎఫ్ కోసం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు రిఫర్ చేయగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం దాసరి మల్లికార్జున రావుకు లక్ష 90 వేల 72 రూపాయలు, ఎ ల్లమాటి రాజ్యలక్ష్మి కి 24,500 వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి చెక్ రూపంలో ఎమ్మెల్యే ఆనందబాబు గురువారం అందజేశారు ఆయనతోపాటు పార్టీ నాయకులు జొన్నగడ్డ విజయ్ బాబు,కేసాని శివకృష్ణ తదితరులున్నారు.

## నేత్ర పర్వంగా అయ్యప్ప స్వామీ నగరోత్సవం




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: అయ్యప్ప స్వామి నగరోత్సవం నేత్రపర్వంగా జరిగింది. బాపట్ల అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న మండల పూజల్లో భాగంగా గురువారం స్వామివారి నగరోత్సవం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ స్వామి వారికీ ఇష్టమైన కర్పూర హారతి ఇచ్చి ప్రారంభించారు. ప్రత్యేక అలంకారంలో కొలువు దీరిన స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి గుడి దగ్గర ప్రారంభమై పాత బస్టాండ్ మీదగా చీలు రోడ్డు సెంటర్ నుండి గడియార స్తంభం, భావనారాయణ స్వామి గుడి శివాలయం గుడి మీదుగా తిరిగి దేవస్థానం చేరుకుంది. విద్యుత్ దీపాల కాంతులు,టపాసులు, కోలాటాలు, భక్తి గీతాల ఆలాపన, భక్తుల శరణు ఘోష, దేవుళ్ళు, రాక్షసుల వేషధారణలతో స్వాములు నృత్యాలతో, చందోలు రెడ్డి పాలెం డప్పులతో, డిజే ధ్వనులతో నడుమ జరిగిన ఉత్సవంలో మహిళలు, చిన్న పిల్లలు దీపాల ప్రదర్శనలతో పాల్గొన్నారు. పట్టణ ప్రజలు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. రోటరీక్లబ్ సభ్యుడు జిట్ట శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గిరిజా రాణి తదితరుల సమేళనంలో ఘనంగా నిర్వహించారు.

# కుట్టుమిషన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఉగ్ర





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ నందు జననీ చారిటబుల్ ట్రస్టు, శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వంతంగా రెండవ విడత శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ చేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే ఉగ్రతో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా స్థిరపడటానికి చేయూత నివ్వాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి స్వంతంగా మహిళలకు కుట్టుమిషన్లు అందజేయడం అభినందనీయమని అదేవిధంగా సిఎస్ మండల టిడిపి తరపున ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు వెంగయ్య అన్నారు. ఈకార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, నియోజకవర్గ జనసేన కన్వీనర్ వరికూటి నాగరాజు, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# 'రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత'




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి భూసమస్యల పరిష్కారం లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు, ఎంపిటిసి బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య)అన్నారు. గురువారం మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలోని ఏకునాంపురం,తుమ్మకుంట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు తమ సమస్యలకు సంభందించి 29 ఫిర్యాదులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, వీఆర్వో మాలకొండయ్య, సర్వేయర్ గురుప్రసాద్, దేవాదాయ, రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## నిజమైన భూ యజమానుల కోసమే రెవెన్యూ సదస్సులు

**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -**

కందుకూరు, మేజర్‌న్యూస్: లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీలో జరిగే రెవిన్యూ సదస్సులకు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజతో కలసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిజమైన భూ హక్కుదారుల కోసమే మీ భూమి మీహక్కు పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్క రైతు ఉపయోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మీభూమి మీ హక్కు కార్యక్రమం పేరుతో డిసెంబర్ 6 నుంచి జనవరి 8వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, లింగసముద్రం మండల గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలు తక్షణం పరిష్కరించాలి




మద్దిపాడు, మేజర్‌న్యూస్: రైతులు సమస్యలు త్వరితగతిన పూర్తిచేయాలని గ్రామ రైతు మోపర్తి లాల్ బహదూర్ కోరారు. గురువారం కొలచనకోటలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సృజనకుమార్ మాట్లా డుతూ రెవిన్యూ సదస్సులో పరిష్కారం కాని సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటినిపరిష్కరి స్తామని తెలిపారు. భూమి మ్యూ టేషన్ 13 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. భూమి కొలతలు 6 మంది ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆర్.ఐ.రమణయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు**



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామం సమీపంలో పి.ఎం కేంద్రీయ విద్యాలయం క్యాంపస్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మార్కాపురం నవోదయ ప్రిన్సిపాల్ టీవీ. గణేష్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్,రిటైర్డ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, విద్యాలయ స్థల దాత సాంబిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు. పీఎం శ్రీ కేంద్రీయవిద్యాలయం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుర్జర్ తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళా రంగానికి కృషి చేస్తున్న డాక్టర్ మద్దాళికి పురస్కారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విజయవాడ కళా వేదికప్రాంగణంలో ధర్మ పదం వేదికగా జరిగిన ఎల్‌సిఎస్ కూచిపూడి నాట్యసమ్మేళన కార్యక్రమంలో చీమకుర్తికి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావుకు బహుముఖ ప్రజ్ఞాశాలి పురస్కారం అందుకున్నారు. సంగీత సాహిత్యం కలలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో సంగీత నాట్య కళాశాల ఏర్పాటు చేశారు. కళలను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.ఎం రత్నరాజు నాట్య గురువు కె.శ్రీలక్ష్మి పాల్గొన్నారు లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చెశ్వరరావు, నాసిర్ మద్దాలి మాధవరావుకు అభినందనలు తెలియజేశారు.అనంతరం ముఖ్యఅతిథి శ్రావణి మాట్లాడుతూ సామాజిక సేవ కళా రంగంలో చీమకుర్తికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు చేసిన సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేశ్వరావు మాట్లాడుతూ కల కోసం కలల అభివృద్ధి కోసం నిరంతరం పాటుబడేటువంటి వ్యక్తి డా. మద్దాళి మాధవరావు అని కొనియాడారు. డా. మద్దాళి మాధవరావు చేస్తున్న సేవలను గుర్తించి జాతీయం కూచిపూడి నాట్య రంగంలో చేస్తున్న కూచిపూడి నాట్య వైభవాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నందుకు ఈ పురస్కారం అందజేయడం, జ్ఞాపికలతో పాటు ప్రశంస పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ చీమకుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్ దగ్గర ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో ఘంటసాల విగ్రహం పక్కనే స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. డా మద్దాళికి పలు స్వచ్ఛంద సంస్థలు, కళాకారులు,అభిమానులు పలువురు బ్రాహ్మణ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణయే విద్యార్థుల ప్రధాన లక్ష్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణయే విద్యార్థుల ప్రధాన ధ్యేయమని, ఇందు కోసం యువతీ యువకులైన విద్యార్థులు మొక్కల పెంపకాన్ని ఒక లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్లాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రాంగణంలో ఎన్.ఎస్.ఎస్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి కొబ్బరి కాయ కొట్టి మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.నిర్మలామణి, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ఎన్.ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి దంపతులకు భక్తుల అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పామూరు రహదారి అయ్యప్పస్వామి పీఠం నందు సకల మాలధారణ స్వాములకు బుధవారం భిక్ష ఏర్పాటుచేసిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి కుమారుడు భూమిరెడ్డి రాజకుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా మాలధారణ స్వాములకు భిక్షవసతి కల్పించినందుకు భూమిరెడ్డి దంపతులకు చిరంజీవి రాజకుమార్ రెడ్డికి ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినట్లు ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు ఇంచార్జి సీడీపీఓ పి.సరోజిని తెలిపారు. మండలంలోని మునగలవారిపల్లెలో మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టు అదేవిధంగా రెడ్డిగారికొత్తపల్లి అంగన్వాడి కేంద్రం1లో అంగన్వాడీ సహాయకురాలు (ఆయా) పోస్టు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న రెండు పోస్టులు జనరల్ కేటగిరి కింద కేటాయించబడినట్లు దరఖాస్తు దారులు వివాహిత అయిఉండి ఆగ్రామంలో నివాసం కలిగి ఉండాలని అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ లోపు వెలిగండ్ల సీడీపీఓ కార్యాలయం నందు తమ దరఖాస్తులను అందజేయాలని సిడిపిఓ సరోజిని తెలిపారు.

## కొల్లు రవీంద్ర సోదరుడు రమణ మృతదేహాన్ని నివాళులర్పించిన: బొమ్మిడి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర సోదరుడు కొల్లురమణ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న నిజాంపట్నం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ గురువారం మచిలీపట్నం వెళ్లి మృతిని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట బోటు అసోసియేషన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్, టిడిపి నాయకుడు నరసింహామూర్తి నాయుడు ఉన్నారు.

## రామన్నపేటలో రెవెన్యూ సదస్సు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయతీ నందు రెవెన్యూ గ్రామసభ సదస్సు కార్యక్రమం గురువారం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులో లేనటువంటి పాసుబుక్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్ సంబంధించి డాక్యుమెంట్స్ అవకతవక్కల గురించి, నూతనంగా హౌసింగ్ లోనికి సంబంధించి ఏవైనా డీకే లాండ్స్‌కి సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ కావాల్సినవారు కానీ ఏ దేనికి సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్కరు కూడా తమ అర్జీని ఇస్తూ సంబంధించిన అధికారితో సంప్రదించవలసిందిగా ఈ సదస్సు కార్యక్రమంలో తెలియజేయడం అన్నది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పార్వతి మండల వ్యవసాయ ధికారి ఐ.కాశీ విశ్వనాథ్, వెలుగు ఆఫీస్ ఏపిఎం శ్రీ నాగవరపు అమ్మ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి పోతిన శ్రీనివాసరా వు, రామన్నపేట వీఆర్ఓ, వీఏఏ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తాసిల్దార్ టి.రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే బింగినపల్లి, సోమరాజు పల్లి, నర్రవానిపాలెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీ మండలంలో సోమరాజు పల్లి, పాకల, బింగినపల్లి, కలికివాయి, కనుమల్ల గ్రామాల్లో సాగునీటి సహకార సంఘ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. సాగునీటి సంఘ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డుతో పాల్గొనాలన్నారు. 14వ తేదీ సాగునీటి సహకార సంఘాల చైర్మన్, వైస్ చైర్మన్, సహకార సంఘ సభ్యులను అదే రోజు ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# కత్తితో బెదిరించిన కేసులో ఇద్దరు అరెస్టు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కావలి మండలం చెన్నయపాలెం గ్రామానికి చెందిన బుట్టి వెంకట్రావు ఈనెల 8 తేదీ వీరేపల్లి బస్సు షెల్టర్ వద్ద ఉండగా కావలి వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి వెంకట్రావును కత్తితో బెదిరించి సెల్ ఫోన్ లాక్కొని వెళ్లిపోయినట్లు ఫిర్యాదుదారుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ అంకమ్మ కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తులో భాగంగా కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ కె.రాజు పాలెం జంక్షన్ వద్ద గురువారం ఉదయం వాహనాలు తనిఖీలో భాగంగా మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వివరాలు చెప్పడంలో తడబడుతూ ఉండటంతో సిఐ మోటార్ సైకిల్‌ను తనిఖీ చేయగా అందులో సెల్ ఫోన్, కత్తి ఉండటంతో వారు పిరిగ రమేష్, మల్లీ దివ్య తేజ ఇరువురు రోడ్డుపై దొంగతనాలు చేస్తూ ఉంటామని వీరేపల్లి జంక్షన్ ఒక వ్యక్తిని కత్తితో బెదిరించి అతని వద్ద సెల్ ఫోన్ తీసుకున్నామని సిఐకి తెలిపారు. ఇద్దరిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ వద్ద హాజరుపర్చారు. వారు బోగోలు మండలం అల్లిమడుగు సంఘం బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో పిరిగ రమేష్‌పై రౌడీషీట్ మల్లీ దివ్య తేజపై సస్పెక్ట్ షీట్ ఉన్నట్లు ఇరువురిపై పలు పోలీస్ స్టేషన్లలో పలు రకాల కేసులు ఉన్నట్లు తేలింది. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ, సిబ్బందిని కందుకూరు డి.ఎస్.పి అభినందించారు.

# రెవిన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం



దర్శి, మేజర్‌న్యూస్: రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తామని, 33 రోజులు పాటు జరిగే రెవిన్యూ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ యం.శ్రావణ్ కుమార్ కోరారు. రెవిన్యూ సదస్సులో 23 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. భూసమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం రెవిన్యూ గ్రామ సభలను ఏర్పాటు చెసిందని ఈ సభలు లోసమస్యలు ను పరిష్కరించునున్నట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని పోతకమురులో గురువారం రెవిన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కారం దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామ స్థాయిలో భూ తగదాలు, రీ సర్వేలో జరిగిన అవకతవకలకు పరిష్కరించునున్నాట్ల తెలిపారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులో వినతిపత్రం అందచేయాలని కోరారు. వినతిపత్రం అందచేసిన అర్జీదారులు రసీదు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్స్ పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని పుచ్చల మెట్టకు చెందిన ఏకేయన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అట్లూరి రామారావు తల్లి కోటిలింగమ్మ 21వ వర్థంతి సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా గురువారం మొదటి రోజు దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులకు చెందిన 90 మంది విద్యార్థులకు రాత మెటీరియల్స్‌ను ఉన్నత పాఠశాల హెచ్‌యం పి.రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఇచ్చిన మెటీరియల్స్‌ని సద్విని యోగం చేసుకుని విజ్ఞానవంతులుగా కావాలని ఆయన కోరారు. పిల్లలకు రాత మెటీరియల్ ఇచ్చిన అట్లూరి రామా రావును ఆయన అభినందించారు. అట్లూరి రామారావు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం కేవలం విద్యకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బికేఎంయు రాష్ట్ర నాయ కుడు జూపల్లి కోటేశ్వరరావు సీనియర్ ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, బి.అవనీంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు

**నిందితుడి వద్ద నుండి రూ.7.41 లక్షల సొత్తు రికవరీ**



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగ కస్తూరి అప్పన్నను ఎట్టకేలకు బాపట్ల జిల్లా చీరాల వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మొహమ్మద్ మోయిన్ మాట్లాడుతూ నిందుతుడి వద్దనుండి 7లక్షల 41 వేల రూపాయల విలువగల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. చీరాలలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో అప్పన్నను రైల్వే స్టేషన్ ఆవరణంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందుతుడు అప్పన్నపై ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో 72కు పైగా కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని తెలిపారు. నిందితుడి వద్ద నుండి సుమారు11 సవర్ల బంగారు ఆభరణాలు 150 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకొని నిందితుడిని కోర్టులో హాజరపరచనున్నట్లుగా తెలిపారు. ఈ కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీనివాసరావును, ఎస్ఐ కమలాకర్‌ను, సిబ్బందిని, ఎస్పీ తుషార్ డూడి అభినందించారని తెలిపారు. సిబ్బందికి నగదు రివార్డులను డీఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి




పామూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ కేశవరెడ్డి సూచించారు. మండలంలోని చింతలపాలెంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతుల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల లో ఎక్కువగా తగాదాలకు సంబంధించిన అర్జీలు వస్తున్నాయన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ బి.వి.రమణారావు, స్పెషల్ ఆఫీసర్ పానకాల రావు, సర్పంచ్ మెడబ లిమి గురవయ్య, ఆర్ఐ వి.మల్లికార్జునరావు, వీఆర్ఓ పి.రమేష్, కేతు విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరిన
## శివ స్వాములు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన శివ స్వాములు 41 రోజు శివ దీక్ష పూర్తి చేసి శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ గురుస్వామి ఇరుముడి కట్టి స్వామి వారి ఆశీర్వాదాలు అందించారు. గ్రామానికి చెందిన ఎస్.రంగ స్వామి, ఎస్.రవి కుమార్, పి.అంజిరెడ్డి, కే.అశోక్ రెడ్డి శ్రీశైలం పాదయాత్రకి వెళ్లారు.

## వైఎస్సార్ విగ్రహావిష్కరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: పామూరు రోడ్‌లోని కనిగిరి మండల జడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి పైపులు ఫ్యాక్టరీ దగ్గర ఏర్పాటు చేసిన నూతన వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్ నూతన విగ్రహ ఆవిష్కరణలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం జిల్లా చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కనిగిరి వైకాపా ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చరువు సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, మాజీ పీసీడీసీ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి, నియోజక వర్గ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఆరు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్. కె.ఆర్. బధిరుల పాఠశాలలో అన్నదానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి లోని భధిరుల ఆశ్రమ పాఠశాలలో గురువారం చీమకుర్తి సాయిబాబా మందిరం ఆధ్వర్యంలో సాయిబాబా పాద సేవకులు కీ. శే. మర్రిపూడి. వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివయ్య ధర్మపత్ని వెంకట మాధురి, వెంకటేశ్వర్లు ధర్మపత్ని ఉమా మహేశ్వరీ, వెంకట ఫణింద్ర కుమార్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ సాయిబాబా మందిరం ట్రస్ట్ సభ్యులు మావిల్లపల్లి. వెంక టేశ్వర్లు, చదలపాక. ప్రసాదరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అంజిరెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో రెవెన్యూ సదస్సు



తర్లుపాడు, మేజర్‌న్యూస్:మండలంలోని గొల్లపల్లి గ్రామంలో తర్లుపాడు మండల తహసీల్దార్ యూ. విజయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన రెవిన్యూ సదస్సులో గొల్లపల్లిలో మొత్తం 33 అర్జీలు వచ్చాయని, ఎక్కువగా మ్యూటేషన్, రేషన్ కార్డు పెన్షన్‌పై వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఖాసీం వలి, సర్వేయర్ శ్రీను, పంచాయితీ కార్యదర్శి కాలంగి శ్రీను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శంకర్, విఏఓ సావిత్రి మహిళా కానిస్టేబుల్ సత్తిభాయ్, రఫీ టిడిపి నాయకులు కోటిరెడ్డి, నారాయణరెడ్డి, రమణారెడ్డి, జాన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సి.ఎస్.పురంలోని పామూరు వెళ్లే రహదారి అయ్యప్పస్వామి దేవస్థానం పీఠం నందు అయ్యప్ప, గోవిందా, శివ, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాములకు గురువారం సి.ఎస్.పురం పట్టణానికి చెందిన టెంట్ సప్లయర్స్ యజమాని పెరుగు సురేష్ పుట్టినరోజు సందర్భంగా స్వాములకు భోజన వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దీక్షా స్వాములకు భోజనవసతి కల్పించడం అభినందనీయ మని తెలిపి భోజనదాత పెరుగు సురేష్‌ను పీఠం శేషవస్త్రంతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, స్థానికులు ఉన్నారు.

# యడవల్లిలో రెవెన్యూ సదస్సు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమాలలో భాగంగా పెద్ద దోర్నాల మండలంలోని యడవల్లి గ్రామ పంచాయతీ గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. టిడిపి మండల పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర కూటమిప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజలకు అత్యధికంగా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం టి.ఎన్.టి. యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఆయన హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరిం చారు. అనంతరం గ్రామ సదస్సును ఉధ్యేశించి తాసిల్దార్ కె.శాంతి మాట్లాడుతూ గ్రామ సదస్సులో ప్రజలు విన్నవించిన ప్రతిఒక్క సమస్యను పరిష్కరిస్తామ న్నారు. ఆక్రమనకు గురైన భూములను పట్టాదారులకు తిరిగి ఇప్పించుటకు నేరుగా ప్రభుత్వ అధికారులే మీవద్దకు వచ్చారని ఈ అవకాశన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, మండల సర్వేయర్ వై.సురేష్‌కుమార్, సర్వేయర్లు, విఆర్ఓ శ్రీనివాసులు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తే మన్ననలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: అంకితభావంతో ఉద్యోగ విధులను నిర్వచించినప్పుడే ప్రజల నుంచి అభిమానం పొంద గలమని కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ఓ సృజన అన్నారు. గురువారం గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ ఉన్నత వైద్యవిద్య కోసం మంగళగిరి ఎన్నారై ఆస్పటల్ మరియు మెడికల్ కళాశాలకు వెళ్లిన సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైనదని, వైద్య అధికారిగా డాక్టర్ పృథ్వీరాజ్ సేవలు అభినందనీయమన్నారు. కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్పీ బాలయ్య మాట్లాడుతూ గొట్లగట్టు ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడంతో పాటు, రోగులకు వైద్య సేవలు అందించుటలో డాక్టర్ పృథ్వి రాజ్ మంచి పేరు తెచ్చుకున్నారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వడ్డే నరేంద్ర, ఉప్పలపాడు, హనుమంతునిపాడు పి.హెచ్.సిల వైద్యాధికారులు డాక్టర్ సుగుణ, సందీప్‌లు, బదిలీ అయినా డాక్టర్ పృథ్వీరాజ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ నారాయణరెడ్డి, బాదరయ్య,పి హెచ్ ఎన్ శైలజ, సిహెచ్ఓ రంగస్వామి, గౌతమ్,ఆశా కార్య కర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం బదిలి అయినా డాక్టర్ పృథ్వీరాజును పూలమాలలు వేసి, సాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. సెమీ క్రిస్మస్ ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

## సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పనిచేయాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: క్షేత్ర స్థాయిలో సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ పంచాయతీలు పనిచేయాలని, అందుకు ప్రభుత్వ శాఖల అధికారుల ఉమ్మడి కృషి ఎంతో అవసరం అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.సి.చెన్నారావు అన్నారు. బుధ వారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ 2030 నాటికీ అన్ని స్థానిక ప్రభుత్వాలు సుస్థిర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. అందుకు అనుగుణంగా గ్రామ, మండల, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసుకోవాలన్నారు. సుస్థిర అభివృద్ధిని సాధించుటకు అన్ని ప్రభుత్వశాఖలతో సమన్వయం కోసం ప్రభుత్వం వివిధ శిక్షణ కార్యక్ర మాలను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై తరగతులు బోధించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్య వేక్షకులు డి.విజయ, ఐ.సి.డి.యస్., అధికారి బి.జ్యోతి, స్వచ్ఛభారత్ యం.ఆర్.సి బాబురావు, ఎ.పి.ఓ రమణి, ఇందిరాక్రాంతి పథం సి.సి.రంగ నాయకులు పంచాయతీ కార్యదర్శులు, సచివా లయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణరెడ్డికి ప్రతిభ సేవా భూషణ్ అవార్డ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కాకినాడ పట్టణం లోని డి ఫంక్షన్ హాల్‌లో బొడ్డేటి దాస్ సహకారంతో స్వామినాయుడు, కర్రీ భామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారము ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కంజుమర్ కోర్ట్ జడ్జి వసంతరావు కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు బొడ్డేటి దాస్ స్వామినాయుడు కర్రీ భామిరెడ్డి చేతుల మీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకునికి ప్రతిభ సేవాభూషణ్ అవార్డ్ ప్రశాంశాపత్రం అందించి శాలువా గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈకార్య క్రమంలో నాలుగు రాష్ట్రాల నుండి వచ్చిన స్వచ్ఛంద సంస్థ యజ మానులు, సామాజిక కార్యకర్తలు, రక్తదాతలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఏర్పాటుచేశిన కాకినాడ పట్టణానికి చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు, ఎన్జీవో సభ్యులు, ఫ్రీడమ్ ఫైటర్ ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు మాచర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు శాంతాబాయి, అభిమానులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లుకు కేంద్రం ఆమోదం అభినందనీయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అభి నందనీయమని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ శంకర్ అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వన్‌నేషన్‌వన్ ఎలక్షన్ బిల్లుకు ఆమోదం తెలిపిందని ఇది హర్షించదగ్గ విషయ మని అన్నారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాల ఎన్నికల నిర్వహించాలని ప్రతి పాదన కేంద్రం తీసుకురావడం క్యాబినెట్ ఆమోదిం చడం శుభ పరిణామం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన మంత్రివర్గం ఈబిల్లు ఆమోదంలో తీసుకున్న చొరవ తెగువ చాలా గొప్ప విషయాలని అన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన క్యాబినెట్‌కు బిజెపి పార్టీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సమాజంలో బాలల హక్కులు పరిరక్షించాల్సిన బాధ్యత సమా జంలోని ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు మండలంలోని పలు పాఠశాలలో ఆమె గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఏల్చూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాల పుట్ట వారి పాలెం లో అంగన్వాడి కేంద్రాన్ని బాలాజీ హై స్కూల్ ను ఆమె సందర్శించారు మధ్యన భోజన పథకం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాల వదిలిన డ్రాప్ అవుట్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంఈఓ లు వి కోటేశ్వరరావు దినేష్ కుమార్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టీడీపీ నాయకులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీ తొమ్మిదో వార్డులో మాజీ వార్డు సభ్యులు మేగడ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేప ట్టారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారా యణరెడ్డి ఆదేశాల టిడిపి సభ్యత నమోదు వేగవంతం చేసినట్లు చెప్పారు.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలసిన చీమకుర్తి ఎంపీపీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యా లయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు.











## శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గురువారం ఒంగోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 24వ డివిజన్ నందు బోను దుర్గా కుసుమాస్ బోటిక్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం 4వ డివిజన్ రిక్షాల బజార్ నందు పేలబ్రోలు రామకృష్ణ పరమహంస మనముడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి ఒంగోలు నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం నందు లింగతోటి రఘు కుమార్తె నిశ్చతార్థం వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. తదుపరి ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ భాగ్యనగర్ బాపిస్ట్ చర్చి నందు సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

**దశ దిన కర్మల్లో...**

అనంతరం ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట నందు ఈదర మహేశ్వరావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులర్పించారు. అక్కడ నుండి ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ త్రోవగుంట నందు నల్లూరి వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

# విశ్వసనీయతకు మారుపేరు 'కామసాని'

**ఎన్ని కష్టాలు వచ్చినా నమ్ముకున్న పార్టీని వీడని ధీరుడు**

**ఎలాంటి ప్రలోభాలకు లొంగని నీతిమంతుడు**

**ఎమ్మెల్యే కందుల కుటుంబానికి వీర విధేయుడు**

**ఉద్దండుల మండలంలో వెన్నుచూపి నిలిచిన నాయకుడు**



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ము కాసి పబ్బం గడుపుకొనే నేటి రోజుల్లో.. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీలో చేరి కందుల నారాయణరెడ్డి అడుగులో అడుగులు వేస్తూ.. తన ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకొని ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా.. గుండె నిండా పార్టీని పెట్టుకొని.. మండలంలోని ఉద్దండ రాజకీయ నాయకులకు ధీటుగా నిలిచి.. ప్రజలతో మమేకమై.. నిత్యం వారి కష్ట సుఖాలను తెలుసుకుంటూ.. వారి మనస్సులను గెలుచుకొని నాడు నాగరాజుకుంట పంచాయతీలో ప్రత్యర్థులకు వచ్చే మెజార్టీని నేడు తన ఖాతాలో వేసుకొని పార్టీ అభ్యర్థి విజయానికి కామసాని రామిరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని ఆ పంచాయతీ ప్రజలు చెప్పుకోవడం విశేషం. తనకు ఎన్ని కష్టాలు వచ్చినా.. గత అధికార పార్టీ నుండి ఎన్ని బెదిరింపులు వచ్చినా.. అన్ని విధాలుగా తొక్కాలని చూసినా.. కామసాని రామిరెడ్డి మాత్రం భయపడిన దాఖలాలు లేవు. అందుకే ఆయన కొనకనమిట్ల మండలంలో ఒక లెజెండరీ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారు.



నాగరాజుకుంట గ్రామంలో పుట్టిన కామసాని రామిరెడ్డి రాజకీయాలపై మక్కువతో తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలో రామిరెడ్డి అడుగులు వేసి విధేయుడిగా నిలిచారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కందుల వెంట ఉంటూ నాగరాజుకుంట పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఉద్దండులైన ప్రత్యర్థ నాయకులకు ధీటుగా నిలచి తన తండ్రి కామసాని వెంకట సుబ్బారెడ్డి పంచాయతీ సర్పంచ్గా అఖండ మెజార్టీతో గెలిపించుకున్నారు. దీంతో మండలంలోని అందరి దృష్టి కామసాని వైపు ఆకర్షించే విధంగా చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి కందుల గెలుపు బాటలు వేశారు. ఈ క్రమంలో మండలంలో కామసానికి గ్రాఫ్ పెరిగింది. కామసాని రామిరెడ్డికి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ లేదా ఎంపిపిగా అవకాశం ఇస్తే టిడిపికి మండలంలో తిరుగు ఉండదనేది మండల ప్రజల అభిప్రాయం. ఈ క్రమంలో ప్రత్యర్థుల ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కష్టకాలంలో కూడా పార్టీ కోసం పనిచేసి.. ఎమ్మెల్యేకు ఎంతో విధేయుడైన కామసానికి మంచి పదవి వస్తే మంచి సేవలందిస్తారనేది మండల ప్రజల అభిప్రాయం. అయితే ఆ దిశగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అడుగులు వేస్తారో లేదో అన్నది మరికొంత కాలం వేచిచూడాల్సిందే.

## 15న 'చెట్లతో చెలిమి'వ్యాస సంపుటి ఆవిష్కరణ సభ: అరుణ, జ్యోతిర్మయి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) ఆధ్వర్యంలో డా.కందేపి రాణీప్రసాద్ రచించిన బాలల సైన్స్ వ్యాస సంపుటి 'చెట్లతో చెలిమ' పుస్తకావిష్కరణ సభ స్థానిక యం.సి.ఏ భవన్, దేవుడుచెరువురోడ్డు నందు 15 తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు జరుగుతోందని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ, పుస్తకావిష్కర్తగా డ్వామా జిల్లా విజిలెన్స్ అధికారిణి పాకల రఘూన్సీరాణి విశిష్టఅతిథులుగా కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు, ప్రరవే



జాతీయ కమిటీ సభ్యురాలు పి.రాజ్యలక్ష్మి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబులు పాల్గొంటారని తెలిపారు. సభానంతరం ఆహ్వాన'కవి సమ్మేళనం' జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు అందరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

## నగరంలో జనసేన పలు సేవా కార్యక్రమాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఒంగోలులో జనసేన నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నగరంలో జన్మదిన సంబరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక 44వ డివిజన్‌లోని ఉమా మనోవికాస కేంద్రంలో గంటా రామానాయుడు ఆధ్వర్యంలో మానసిక పిల్లల మధ్య కేక్ కట్ చేసి భోజనం ఏర్పాటు



చేశారు. అనంతరం హౌసింగ్‌బోర్డు కాలనీలోని బొమ్మరిల్లులో పేద పిల్లల వసతిగృహంలో పురణి ప్రభావతి ఏర్పాటు వేడుకలో జడ ముఖ్యఅతిథిగా విచ్చేసి పిల్లలకు బట్టలు, పండ్లు, చాక్లెట్స్‌తో పాటు భోజనం ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు గంటా రామానాయుడు, కరేటి కిరణ్‌కుమార్, బొమ్మినేని మురళి, బ్రహ్మనాయుడు, గంధం నరేష్, మేళం శ్రీను, 44 డివిజన్ కార్పొరేటర్ గోపాలరెడ్డి, డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మరియమ్మ, రవణమ్మ, నిర్మలా, తదితరులు పాల్గొన్నారు.







# ఒంగోలులో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

**సందడి చేసిన సినీనటి శ్రీలీల**

**పలు విభాగాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైయ్యింది. సినీనటి శ్రీలీల సందడి చేశారు. షోరూమును ప్రారంభించారు. పలు విభాగాలను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు ప్రారంబించారు. ముందుగా అతిథులను నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్యఅతిథిగా హాజరై షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. శ్రీలీలను చూసేందుకు యువత ఎగబడ్డారు. ఈ ప్రారంభోత్సవంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్, ముఖ్య నేతలు పాల్గొన్నారు.